మంగళవారం

24 మార్చి 2026

సంపుటి: 02 సంచిక:361

పేజీలు : 05, వెల రూ. 2రూ/

ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal


## 2029లో 'మహిళా రిజర్వేషన్' అమలు!

మొత్తం 816కు పెరుగనున్న లోక్‌సభ సీట్ల సంఖ్య

ఇందులో 273 సీట్లు మహిళలకు రిజర్వ్

కొత్త జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ



2లో



### పరిస్థితిని నిశితంగా

# పరిశీలిస్తున్నాం

### యుద్ధ ప్రభావం ఎన్నో సవాళ్లను తీసుకొచ్చింది

### గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టాం

న్యూఢిల్లీ, : పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రజల జీవితాలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతున్నదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పేర్కొ న్నారు. యుద్ధ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, ఈ సంక్షోభం భారత్‌కు ఆర్థిక, జాతీయ భద్రత, మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందన్నారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. దేశానికి ఇంధన సరఫరా ఎలాంటి అంతరాయాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. భారత్‌కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని, యుద్ధం కారణంగాఈ మార్గంలో నౌకల రాకపోకలు సవాలుగా మారాయన్నారు. అయినప్పటికీ ఇంధన సరఫరాలపై తీవ్ర ప్రభావం

వివరాలు2లో..

### కొత్త ఆలోచనలతో రండి..

# పరిశ్రమలు పెట్టండి

-'ఉక్కు' శక్తిగా మారనున్న నక్కపల్లి

-ఇక్కడ స్టీల్‌ప్లాంట్‌కు కాదు... స్టీల్ సిటీకే పునాది వేశాం

-అర్సెలార్ మిట్టల్ -- నిప్పన్ స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు






నక్కపల్లి, అనకాపల్లి విలేకరులు : 'నక్కపల్లి ప్రాంతంలో దేశంలోనే అతిపెద్ద ఉక్కు పరిశ్రమ రాబోతోంది. ఉక్కు రంగంలో నక్కపల్లి ఉక్కు శక్తిగా మారబోతోంది. ఇది ఒక చరిత్ర. ఈ ప్రాంత వాసులు చాలా అదృష్టవంతులు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశ్రమలకు ఎపి బెస్ట్ ప్లేస్ అని పేర్కొన్నారు. 'కొత్త ఆలోచనలతో రండి... పరిశ్రమలు పెట్టండి' అని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో చందనాడ రెవెన్యూ పరిధిలో ఆర్సెలార్ మిట్టల్ -- నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి. కుమార స్వామి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులతో కలిసి సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదని... స్టీల్ సిటీ నిర్మాణం కోసమని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ మన రాష్ట్రానికి రావడం చాలా మంచి పరిణామమని, అనకాపల్లి, ఉత్తరాంధ్ర ప్రాంతంతోపాటు రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు పెట్టడానికి ఈ స్టీల్‌ప్లాంట్ ఉపకరిస్తుందని అన్నారు. 20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఈ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును శంకుస్థాపన చేసుకున్నామని, ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని వివరించారు. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నానన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రెండు దశల్లో ఇక్కడ నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుందని, రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని

వివరాలు2లో..

### కొలంబియాలో

# కూలిన సైనిక విమానం




బొగోటా, మార్చి 23 : పెరూ సమీపంలో 110 మంది సైనికులతో వెళ్తున్న కొలంబియా సైనిక విమానం దగ్ధమైంది. ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే ఈ ఘటన జరిగింది. ఎంతమంది మరణించారో, గాయపడ్డారో అనే విషయాన్ని అధి కారులు ఇంకా ధ్రువీకరించలేదు. దాదాపు 45 మంది సైనికుల వరకు మృతిచెందినట్లు సమాచారం. కొలంబియా దేశంలోని మా రుమూల దక్షిణ అమెజాన్ ప్రాంతంలో 110 మంది సైనికులతో

వివరాలు2లో..

### కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన

# నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ : రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసే ఎలాంటి ప్రతిపాదన కూడా ప్రభుత్వం వద్ద పరిశీలనలో లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంట్‌లో తెలిపారు. అయితే రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, వీటిలో కిసాన్ క్రెడిట్ కార్డు (కెసిసి) ద్వారా సకాలంలో తగినంత రుణం అందించడం కూడా ఒకటి మంత్రి తెలిపారు. అలాగే, సవరించిన వడ్డీ రాయితీ పథకం (ఎంఐఎస్ఎస్) కింద రూ 3 లక్షల వరకూ రుణాన్ని రాయితీ వడ్డీ రేట్లకు అందిస్తున్నాయని, వీటిని సకాలంలో తిరిగి చెల్లించే వారికి అదనపు ప్రోత్సహకాలను కూడా అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఆర్‌బిఐ మార్గదర్శకాల మేరకు పూచీకత్తు లేని స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను రూ. 1.60 లక్షల నుంచి రూ 2 లక్షలకు

వివరాలు2లో..

# యుద్ధానికి ఐదురోజుల హాల్ట్



**ఇరాన్‌లోని గౌరవప్రదమైన నేతలతో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్..**

**ఇదంతా ట్రంప్ కుట్రేనన్న ఇరాన్**

**అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టీకరణ**

**అమెరికా, ఇజ్రాయెల్ చిత్తుగా ఓడిపోయాయని ఎద్దేవా**

**ట్రంప్ ప్రకటనతో దిగివచ్చిన క్రూడాయిల్ ధరలు**

వాషింగ్టన్, మార్చి 23: హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై భీకర దాడులు చేస్తా మని 48 గంటల అల్టిమేటం జారీచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరుసటి రోజే మాట మార్చారు. ఇరాన్‌తో చర్చల మంత్రం జపిస్తున్నారు. మధ్యప్రాచ్యం లో యుద్ధానికి పూర్తి పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని- సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై చేయాలనుకున్న అన్ని రకాల దాడులను ఐదు రోజుల పాటు వాయిదావేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనికి సంబంధించి సోమవారం ట్రూత్ సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. అయితే ట్రంప్ ప్రకటనను ఇరాన్ తోసిపుచ్చింది. తమ దేశంపై దాడులకు ట్రంప్ భయపడ్డారని, అందుకే డ్రామా ఆడుతున్నారని, అదను చూసి మళ్లీ దాడులకు ప్లాన్ చేస్తున్నారని టెహ్రా న్ స్పష్టంచేసింది. ఇదిలా ఉంటే ట్రంప్ ప్రకటనతో ముడిచమురు ధరలు తగ్గి, బ్రెంట్ క్రూడాయిల్ ధర తగ్గింది. అమెరికా, ఇరాన్ మధ్య రెండు రోజులుగా సానుకూల, ఫలప్రదమైన చర్చలు జరిగాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నానని ట్రంప్ పేర్కొన్నారు. ఇంకా ఐదురోజుల

వివరాలు2లో..

### 'వనవాసి' మాట గిరిజన

# హక్కుల్ని కాలరాయడానికే



**భాజపా, ఆరెస్సెస్‌లపై రాహుల్ ధ్వజం**

**వడోదరా సభలో**

**విల్లంబులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**

వడోదరా: గిరిజనుల్ని భాజపా, ఆరెస్సెస్‌లు 'వనవాసి' అని పిలవడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం ఖండించారు. శతాబ్దాలుగా జలాలు, అడవులు, భూమిపై తొలి యాజమాన్యం గిరిజనులదేనని, ఆ హక్కును వారికి లేకుండా చేయడం కోసం భాజపా, ఆరెస్సెస్‌లు వారిని కేవలం అడవుల్లో నివసించే వనవాసులుగా అభివర్ణిస్తున్నాయని గుజరాత్‌లోని వడోదరాలో సోమవారం జరిగిన 'ఆదివాసి అధికార్ సంవిధాన్ సమ్మేళన్'లో ప్రసంగిస్తూ రాహుల్ పేర్కొన్నారు. దేశంలో కుల గణన జరిగితే అధికారం, సంపదలో గిరిజనులకు భాగస్వామ్యం లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. "21వ శతాబ్దంలో ఆరెస్సెస్-భాజపాలు సృష్టించిన ఒక కొత్త పదం ప్రాచుర్యం పొందుతోంది. అదే వనవాసి(అడవిలో నివసించేవారు). వనవాసి అంటే గిరిజనులు కేవలం అడవుల్లో నివసిస్తున్నారే తప్ప ఆదిమ కాలం నుంచీ అడవులకు యజమానులు కాదని అర్థం. ఆదివాసి అంటే అడవులు, భూములు, జలాలపై తొలి యాజమాన్య హక్కులు కలిగినవారని. ఈ రెండు మాటలకూ చాలా తేడా

వివరాలు2లో..

# వెనక్కి వెళ్లిన పరిశ్రమలు.. వెతుక్కుంటూ వస్తున్నాయ్



### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

విశాఖపట్నం: గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోతే.. ఇప్పుడు రాష్ట్రాన్ని అవే వెతుక్కుంటూ వస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో మన రాష్ట్రానికి వస్తున్నవే అధికమని, చంద్రబాబు వంటి దార్శనిక నేత సీఎంగా ఉండడం వల్లే ఇది సాధ్యమవుతోందని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రం బలంగా ఉండాలంటే పెట్టుబడులు రావాలి. వాటిని ఆకర్షించే నేత కావాలి. నాకు ఆ అనుభవం లేదు. లక్ష మందికి ఉపాధి కల్పించే పెట్టుబడులు వస్తున్నాయంటే పెట్టుబడిదారులను ఒప్పించాలి. వారిని ఒప్పించి తీసుకురావాలంటే విలక్షణమైన నేత సీఎంగా ఉండాలి. అటువంటి దురంధరుడు చంద్రబాబు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ఎప్పుడు కలిసినా ఏపీ పెట్టుబడులను బాగా ఆకర్షిస్తోంది, అనుభవం కలిగిన

వివరాలు2లో..

# 'ఆర్సెలార్ ఉక్కుతో.. ఏపీ పారిశ్రామిక రంగం బలోపేతం

### కేంద్రమంత్రి కుమారస్వామి



అనకాపల్లి, విశాఖపట్నం: అర్సెలార్ మిత్తల్ ఉక్కు కర్మాగారంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు బలోపేతం అవుతాయని, ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అన్నారు. ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన

వివరాలు2లో..

# 2029లో 'మహిళా రిజర్వేషన్' అమలు!

న్యూఢిల్లీ, మార్చి 23: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మహిళా నాయకత్వమే లక్ష్యంగా నిర్ణయం తీసుకుంది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే మహిళా రిజర్వేషన్లు అమలు చేసేలా 'నారీ శక్తి వందన్ అధినియం' చట్టానికి కీలక సవరణలు తీసుకు రావాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. దేశ రాజకీయాల్లో మహిళా శక్తికి పట్టం కట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద సాహసోపేతమైన ముందడుగు వేస్తోంది.2011 జనా భా లెక్కల ఆధారంగా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ చట్టం అమలయితే, మొత్తం లోక్‌సభ సీట్లు 816కు పెరుగుతాయి. ఇందులో 273 సీట్లు మహిళలకు రిజర్వ్ చేయబడతాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంటులో మహిళల ప్రాతినిథ్యాన్ని పెంచే దిశగా ఇది ఒక పెద్ద ముందడుగు అవుతుంది.బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, 2011 జనా భా లెక్కల ఆధారంగా ఈ కొత్త చట్టాన్ని రూపొందించే ప్రణాళికలతో మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధమ వుతోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రతిపాదిత చట్రం ప్రకారం, మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుంచి 816కు పెరుగు తుంది, ఇందులో 273 సీట్లు మహిళలకు రిజర్వ్ చేయబడతాయిఅసలు చట్టం ప్రకా రం, కొత్త జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తర్వాత మాత్రమే ఈ రిజర్వేషన్ అమల్లోకి వస్తుందని నిర్దేశించబడింది. అయితే, కేంద్ర ప్రభుత్వం వేగంగా ముందుకు వెళ్లాలని ఆసక్తిగా ఉందని, చట్టాన్ని సవరించి, పార్లమెంటు దిగువ సభలో మహిళల ప్రాతినిథ్యాన్ని పెంచేందు కు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఒక బిల్లును ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయిరాజ్యాంగ సవరణ సులభంగా ఆమోదం పొందడానికి విస్తృత మద్దతు కూడగట్టే ప్రయత్నం జరుగుతోందని ప్రతిపక్ష పార్టీలతో జరిపిన ప్రాథమిక సంప్రదింపులు కూడా సూచించాయి. క్యాబినెట్ ఆమోదం తర్వాత, ఈ చట్టాన్ని మొదట రాజ్యసభలో, బహుశా వచ్చే వారంలో ప్రవేశపెట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. 2023లో ఆమో దించబడిన ఈ మహిళా రిజర్వేషన్ చట్టం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు రెండింటిలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తుంది. కానీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పెండింగ్ లో ఉన్నందున ఇది ఇంకా అమలులోకి రాలేదు.నియోజకవర్గాల పునర్విభజనకు ముందే ప్రభుత్వం రిజర్వేషన్ను అమలు చేయడానికి ముం దుకు వెళితే, మరో రాజ్యాంగ సవరణ అవసరం అవుతుంది. ప్రస్తుతం మహిళా రిజర్వే షన్‌ను, చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల అనంతరం జరిగే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియతో ముడిపెడుతు న్న చట్టంలోని సెక్షన్ 5ను పార్లమెంటు సవరించాల్సి ఉంటుంది.రాజ్యాంగ మార్పుగా, ఆర్టికల్ 368(2) ప్రకారం.. ఉభయ సభలలో మొత్తం సభ్యులలో మెజారిటీ, హాజరై ఓటు వేసిన వారిలో కనీసం మూడింట రెండు వంతుల ఆమో దం తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది. లోక్‌సభలో 240 మంది, రాజ్యసభలో 103 మంది ఎంపీలు మాత్రమే ఉన్న బీజేపీకి, ప్రతిపక్ష పార్టీల మద్దతు లేకుండా ఈ సవరణను ఆమోదించడానికి ఏ సభలోనూ తగి నంత సంఖ్యాబలం లేదు.గతవారం, మహి ళా రిజర్వేషన్ల చట్టం అమలుకు సంబంధించిన 'విధానాలు, కార్యాచరణ ప్రణాళిక'పై చర్చించడానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజును కోరారు. అయితే మహిళా రిజర్వేషన్ల అమలును 2029 లోపు పూర్తి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ కేబినెట్ కమిటీ సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారులాటరీ విధానం ద్వారా మహిళా సీట్లు కేటాయింపుమహిళా రిజర్వేషన్లు అమలైతే పార్లమెంటులో మూడో వంతు సీట్లు (33 శాతం) మహిళలకే దక్కుతాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా ని యోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టి, ఈ రిజర్వేషన్లను అమలు చేయాలన్నది కేంద్రం ఆలోచిస్తోంది. దీనికోసం కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే సవరణ బిల్లు ను ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విపక్ష నాయకులతో సంప్రదింపులు జరుపుతూకోసం డీలిమిటేషన్ చట్టం తో పాటు ఇతర నిబంధనలను కూ డా సవరించాల్సి ఉంటుంది.జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పరిధి మార్చిన తర్వాత, ఏయే స్థానాలను మహిళలకు కేటాయించాలనే అంశా న్ని లాటరీ విధానం (డ్రా ఆఫ్ లాట్స్) ద్వారా నిర్ణయించనున్నారు. దీనివల్ల రిజర్వేషన్ల కేటాయింపులో పారదర్శకత ఉంటుందని, ప్రతి ఎన్నికకూ మహిళా స్థానాలు మారుతూ ఉంటాయని అధికారులు వివరిస్తున్నారు.

## 'ఆర్సెలార్ ఉక్కు'తో.. ఏపీ పారిశ్రామిక రంగం బలోపేతం

మొదటి పేజీ తరువాయి



సభలో.. 'వేదికపై ఉన్న పెద్దలందరికీ నా హృదయ పూర్వక నమస్కారాలు' అంటూ ఆయన తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఏపీలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడంతోపాటు దేశ ఆర్థిక అభివృద్ధికి సమీకృత ఉక్కు పరిశ్రమ ఉపకరిస్తుందన్నారు. గడువులోగా పూర్తిచేసి, వీలైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. 'కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆత్మనిర్భర్ భారత్, మౌలిక సదుపాయాల విస్తరణ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు.. పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. వికసిత్ భారత్-2047ను సాకారం చేసేందుకు వీలుగా దేశీయంగా ఉక్కు సామర్థ్యాన్ని పెంచడం, విలువ ఆధారిత ఉక్కు ఉత్పత్తిని ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంపై దృష్టి సారిస్తున్నాం. ఉక్కు ఉత్పత్తిదారుల కోసం మౌలిక సదుపాయాల అనుసంధానం, ముడిసరకు భద్రత, సులభతర వాణిజ్యానికి ప్రాధాన్యమిస్తున్నాం' అని చెప్పారు.

విశాఖ ఉక్కు పునరుద్ధరణకు ప్రాధాన్యం

'విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిలబెట్టడం మాకు అత్యంత ప్రాధాన్య అంశం. ఇందుకు కేంద్రం రూ.11,440 కోట్ల ఆర్థిక సహకారాన్ని అందించింది. తద్వారా కార్యకలాపాలు వేగవంతం కావడంతోపాటు నిరంతరాయంగా ఉత్పత్తి జరుగుతోంది. ఉత్పత్తి సామర్థ్యం పెంపు, ఉద్యోగులు, భాగస్వాముల్లో విశ్వాసం పెంపొందించేందుకు చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయి' అని చెప్పారు. చంద్రబాబు శ్రద్ధ, చొరవతో ఏపీ అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతోందని కితాబిచ్చారు. 'చంద్రబాబు పరిపాలన అనుభవం, ఆధునిక దృక్పథం, పారిశ్రామిక అభివృద్ధి పట్ల నిబద్ధత.. దేశంలోనే అత్యంత ప్రగతిశీల, పెట్టుబడులకు అనువైన రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపాయి. చంద్రబాబు-పవన్‌కల్యాణ్.. దృఢమైన నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతోంది. తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి లోకేశ్ రాణిస్తున్నారు' అని కేంద్రమంత్రి ప్రశంసించారు.

## కొలంబియాలో కూలిన సైనిక విమానం

మొదటి పేజీ తరువాయి

వెళ్తున్న కొలంబియా సైనిక విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. విమాన శిథిలాల నుంచి సుమారు 57 మందిని ప్రాణాలతో బయటకు తీశారు. ఈ సంఘటనపై అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. 'ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని నేను ఆశిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిననిర్మలా సీతారామన్

మొదటి పేజీ తరువాయి

కేంద్రం పెంచిందని మంత్రి తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి మొదలైన పంటల బీమా, భూమి కలిగిన రైతులకు ప్రత్యక్ష నగదు బదిలీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే, మరోక ప్రశ్నకు సమాధానం ఇస్తూ సైనికులకు ఇచ్చే వైకల్య పింఛనకు సంబంధించి ఆదాయపు పన్ను మినహాయింపు ఇప్పటికీ అమల్లో ఉందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. 2025 ఆదాయపు పన్ను చట్టంలో దీనికి సంబంధిం చిన కొత్త నిబంధనను జత చేర్చినట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 31 నాటికి వైకల్యంతో సైనిక రంగం నుంచి పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది సంఖ్య 1,47,263గా మంత్రి తెలిపారు. వైకల్య పింఛను పొందుతున్న సిబ్బంది సంఖ్య 89,598గా మంత్రి పేర్కొన్నారు.

## 'వనవాసి' మాట గిరిజన హక్కుల్ని కాలరాయడానికే

మొదటి పేజీ తరువాయి

ఉంది" అని రాహుల్ తెలిపారు. మరోవైపు.. భారత్-అమెరికాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత విరుచుకుపడ్డారు. వాణిజ్య ఒప్పందం పేరుతో మోదీ.. భారత వ్యవసాయ రంగాన్ని అమెరికా సంస్థలకు బార్లా తెరిచేశారని దుయ్యబట్టారు.

## వెనక్కి వెళ్లిన పరిశ్రమలు.. వెతుక్కుంటూ వస్తున్నాయ్

మొదటి పేజీ తరువాయి

నేత ఉండడమే మీకు కలిసొస్తుందంటారు. ఎన్నికల ముందు అలాంటి నేత ఉండాలని కోరుకున్నా' అని పవన్ కల్యాణ్ చెప్పారు.పెట్టుబడిదారులకు స్ఫూర్తి'ఈ ఉక్కు పరిశ్రమ చాలా మంది పెట్టుబడిదారులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. 18 నెలల్లో సాకారమైన ఈ పరిశ్రమ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు నిదర్శనం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేగంగా అనుమతులు ఇవ్వడంపై దృష్టి సారించాం. పారిశ్రామిక అనుకూల విధానాలు తెచ్చి, పెట్టుబడులను ఆకర్షించాం. శాంతిభద్రతలను కాపాడుతున్నాం. అందుకే గూగుల్ డేటా సెంటర్ వంటి ఐటీ సంస్థలు విశాఖను వెతుక్కుంటూ వచ్చాయి. ఇది కూటమి ప్రభుత్వం మీద వారికున్న విశ్వాసం. తక్కువ కాలుష్యం ఉండేలా ఏర్పాటుఉత్తరాంధ్రలో దేశంలోనే అతి పెద్ద పర్యావరణ హితమైన అత్యాధునిక స్టీల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్న లక్ష్మీనివాస్ మిత్తల్‌కు ధన్యవాదాలు. ఆయన చాలా స్ఫూర్తిదాయక పారిశ్రామికవేత్త. తక్కువ కాలుష్యం ఉండేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. పర్యావరణశాఖ మంత్రిగా దీన్ని హర్షిస్తున్నా. 2014-19 మధ్య రాయలసీమకు కియా రాగానే అక్కడి పరిస్థితులు మారిపోయాయి. ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో ఉక్కు పరిశ్రమతో ఈ ప్రాంత దశ మారిపోనుంది' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## విశాఖలో సందడి చేసిన నటి శ్రుతి హాసన్

విశాఖ: విశాఖపట్నంలో నటి శ్రుతి హాసన్ సందడి చేశారు. విశాఖలో గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌ను ఎమ్మెల్యేలు సి.హెచ్. వంశీ కృష్ణ, వి. రామకృష్ణ బాబుతో కలిసి శ్రుతి హాసన్ ప్రారంభించారు. తమ అభిమాన నటిని చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. షోరూం ప్రారంభోత్సవం అనంతరం అభిమానులతో సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.

# పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

పడకుండా కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటుందని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులున్నారని, వారి రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని లోక్‌సభకు వెల్లడించారు.మూడు వారాలుగా యుద్ధంకొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు.పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారుఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఎల్పీజీ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్స్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు.రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారుప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ప్లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు.

# కొత్త ఆలోచనలతో రండి..పరిశ్రమలు పెట్టండి

మొదటి పేజీ తరువాయి

వివరించారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు ప్రపంచ వ్యాప్తంగా చాలా మంచి పేరుందన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతోపాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుందని, 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారని తెలిపారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తారని వివరించారు. జాతీయ రహదారిని అనుసంధానిస్తూ నాలుగు వరసల రహదారి పూర్తి అవుతుందన్నారు. పైపులైన్ ద్వారా పరిశ్రమకు ముడిసరుకు సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు... ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపురేఖలు మారతాయన్నారు. ఈ పరిశ్రమకు ఇంతవేగంగా భూసేకరణ, అనుమతులను ఒక్క మన రాష్ట్రంలోనే ఇచ్చామన్నారు. దేశంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకు, ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి తయారీ రంగం వరకు అన్నింటికీ రాష్ట్రంలో మెండైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునేందుకు సహకారం అందిస్తామని ప్రకటించారు.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి.కుమార స్వామి మాట్లాడుతూ ఈ పరిశ్రమ ఎపికి వచ్చి స్టీల్ ఎకోసిస్టమ్‌ను సాకారం చేసిందని తెలిపారు. జాతీయ ఉక్కు వినియోగ విధానాన్ని అనుసరించి దేశవ్యాప్తంగా ఉక్కు ఉత్పాదన పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ స్టీల్ ప్రాజెక్టు సాకారం కావడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అనుసరించామని తెలిపారు. ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ మాట్లాడుతూ నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలో ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు ఉంటాయని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, టిజి.భరత్, కె.అచ్చెన్నాయుడు, జి.సంధ్యారాణి, అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అదే ప్రాగంణంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించిన వివరాలు, ఉక్కు రంగంలో ప్రగతి వంటి అంశాలపై ప్రదర్శించిన వీడియోలను తిలకించారుసిపిఎం నేతల గృహ నిర్బంధమిట్టల్ స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనకు సిఎం సహా పలువురు మంత్రులు వస్తున్న నేపథ్యంలో సిపిఎం నాయకులపై పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. సిపిఎం నక్కపల్లి మండల కార్యదర్శి ఎం.రాజేష్‌ను ఆయన స్వగ్రామమైన ఎన్.నర్సాపురంలో, సిపిఎం నాయకులు ఎం.మహేష్‌బాబును రాజయ్యపేటలో గృహ నిర్బంధం చేశారు. ప్రభుత్వ, పోలీసు చర్యను సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఓ ప్రకటనలో ఖండించారు. నిర్వాసితులను కూటమి ప్రభుత్వం మోసగిందని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అన్నారు. ప్లాంట్ కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా, వారి త్యాగాలను తక్కువ చేసి, సిఎం ధన్యవాదాలతో సరిపెట్టారని విమర్శించారు.

# యుద్ధానికి ఐదురోజుల హాల్ట్

మొదటి పేజీ తరువాయి


పాటు లోతైన, వివరణాత్మక, నిర్మాణాత్మక చర్చలను దృష్టిలో ఉంచుకుని.. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై చేయాలనుకున్న అన్ని రకాల సైనిక దాడులను వాయిదా వేయవలసిందిగా తమ బలగాలను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఇరాన్‌పై దాడులకు బ్రేక్ ఇచ్చామని, ఐదు రోజులు దాడులు చేయబోమని, పశ్చిమాసియా దేశాల్లో తాను శాంతికి కృషి చేస్తానన్న ట్రంప్ ప్రకటనను ఇరాన్ తోసిపుచ్చింది. అసలు ఎలాంటి చర్చలు జరగడం లేదని, ఇదంతా ఆయన ఆడుతున్న డ్రామా అని ఖండించింది. మళ్లీ అదును చూసి దాడులు చేయడానికి జరుగుతున్న కుట్ర అని ఇరాన్ ఓ ప్రకటనలో తెలిపింది. తమపై దాడులకు ట్రంప్ భయపడ్డారని, అమెరికా, ఇజ్రాయెల్‌లు చిత్తుగా ఓడిపోయాయని ఇరాన్ ఎద్దేవా చేసింది.అమెరికాతో ఎలాంటి చర్చలూ జరగడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రకటించింది. సమయం చూసి మళ్లీ తమపై దాడులు చేసేందుకే ట్రంప్ ప్లాన్ చేశారని, ఆయన మాటలను నమ్మబోమని ఇస్లామిక్ రిపబ్లిక్ తేల్చిచెప్పింది. చర్చల విషయంలో ఎవరూ మధ్యవర్తిత్వం వహించడం లేదని, అమెరికాతో ఎలాంటి చర్చలూ జరగడం లేదని స్పష్టంచేసిందిహోర్ముజ్ జలసంధిపై మా వైఖరి మారలేదని, ఇరాన్‌పై దాడి చేస్తున్న దురాక్రమణదారులకు ఆ జలమార్గం మూసివేసే ఉంటుందని టెహ్రాన్ మీడియా తెలిపింది. ఇరాన్ పార్లమెంటు జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిటీ ప్రతినిధి ఇబ్రహీం రెజాయీ మాట్లాడుతూ.. 'మా పోరాటం కొనసాగుతోంది. సైతానుకు ఇది మరో ఓటమి. ట్రంప్, అమెరికా మరోసారి విఫలమయ్యాయి' అని పేర్కొన్నారు. తమతో యుద్ధంపై మరోసారి ట్రంప్ వెనక్కి తగ్గారని ఎగతాళి చేసింది.చర్చలు నిజమే: ట్రంఎఅమెరికాతో గానీ, మధ్యవర్తుల ద్వారా గానీ ప్రత్యక్ష సంప్రదింపులు జరగలేదని ఇరాన్ ప్రకటించడంతో.. చర్చలు నిజంగానే జరుగుతున్నాయని, ఆదివారం రాత్రి కూడా అవి జరిగాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్ తగిన ఒప్పందం కుదుర్చుకోవాలని తీవ్రంగా కోరుకుంటోందని ట్రంప్ చెప్పారని, ఇంధన కేంద్రాలపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేసినట్లు ఆయన ధ్రువీకరించారని ఫాక్స్ న్యూస్ వెల్లడించింది. అమెరికా అధికారులు స్టీవ్ వైకాఫ్, జారెడ్ కుష్నర్ ఇరాన్‌కు చెందిన గౌరవ ప్రదమైన నేతలతో ఇటీవల చర్చలు జరిపారని ట్రంప్ తెలిపారు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు అమాంతం దిగొచ్చాయి. సోమవారం ఉదయం 110 డాలర్లకు పైగా పలికిన బ్రెంట్ క్రూడాయిల్ ధర, ట్రంప్ ప్రకటన తర్వాత 96 డాలర్లకు తగ్గింది.

## గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దకే వైద్య సేవలు

**జిల్లాలో మీ ఇంటికి - మీ డాక్టర్" ప్రాజెక్టుకు శ్రీకారం**

**మొబైల్ మెడికల్ యూనిట్ వాహనం ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 23: గిరిజన, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలను వారి ఇంటి వద్దకే అందించే లక్ష్యంతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లిమీ ఇంటికి - మీ డాక్టర్" అనే వినూత్న ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటుచేసిన సంచార వైద్యశాల యూనిట్ వాహనానికి కలెక్టర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించి, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి సి.ఎస్.ఆర్ నిధులు రూ. 8.40 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు మూడేళ్ల పాటు జిల్లాలో అమలుకానుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు జిల్లాల్లో ఈ ప్రాజెక్ట్ ఎంపిక కాగా అందులో పార్వతీపురం మన్యం జిల్లా ఉండటం గర్వకారణమని అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో శిశు మరణాల రేటు, మాతృ మరణాల రేటు తగ్గించడం, అంటువ్యాధుల నియంత్రణ మరియు శత శాతం టీకా కార్యక్రమాన్ని సాధించడం ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాకు ఒక మొబైల్ మెడికల్ యూనిట్ కేటాయించబడిందని, ఇందులో ఒక డాక్టర్, నర్సు, ఫార్మసిస్ట్ మరియు డ్రైవర్ ఉంటారన్నారు. వీరు ప్రతి ఇంటిని సందర్శించి, ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ కాలనీలు మరియు నిరుపేద కుటుంబాలకు ప్రాథమిక చికిత్సతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కొమరాడ మండలంలోని 98 గ్రామాల్లో వైద్యసేవలు అందనున్నట్లు చెప్పారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు, 0-6 ఏళ్ల లోపు పిల్లలు, టీబీ, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారు మరియు 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు సేవలందిస్తారని చెప్పారు. నెలకు సుమారు 2,000 మందికి, ఏడాదికి 24 వేల మందికి చొప్పున, మూడేళ్లలో సుమారు లక్ష మందికి వైద్య సేవలు అందించేలా లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని అన్నారు. ప్రాజెక్ట్ సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు అధ్యక్షులుగా 'ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ కమిటీలు' ఏర్పాటు చేయబడ్డాయని కలెక్టర్ వివరించారు. ఈ మొబైల్ యూనిట్ ద్వారా గిరిజనులు వారి ఇంటి వద్దే వైద్యం పొందే సౌలభ్యం వచ్చిందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా. మంచిపల్లి శ్రీరాములు, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి

**సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షురాలు - వి.లక్ష్మి**

ప్రజాస్వామ్యం / గజపతినగరం :

మండల కేంద్రమైన గజపతినగరంలో సిఐటియు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి వేడుకల సభ ఘనంగా జరిగింది భగత్ సింగ్ చిత్రపటానికి ముందుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి, కమిటీ సభ్యులు పి కోటి ,సిఐటియు మండల నాయకులు బి కనకరాజు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వి లక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ కీలక భూమిక పోషించారని ఆమె కొనియాడారు. దేశం నుండి బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టాలని దృఢ సంకల్పంతో భగత్ సింగ్ స్వాతంత్ర్య పోరాటం చేశారని లక్ష్మి కొనియాడారు. పిన్న వయస్సులోనే దేశం కోసం అసువులు బాసిన పోరాటయోధుడు



భగత్ సింగ్ అని ఆమె అన్నారు.భగత్ సింగ్ , రాజ్ గురు ,సుఖ దేవ్ స్వాతంత్ర పోరాటంలో ఉరికంభం ఎక్కారని ఆమె అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో భగత్ సింగ్ వీరోచితమైన పోరాటంతో పాటు కార్మిక, కర్షక ఐక్యత, దోపిడీ, పీడనలేని సమాజం కోసం సోషలిజం స్థాపన కోసం పోరు సాగించాలని ఆమె అన్నారు.స్పష్టమైన సైద్ధాంతిక అవగాహనతో ప్రపంచవ్యాప్తంగా కార్మిక పీడన దోపిడి నశించడానికి పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని ఆమె కొనియాడారు.యావత్ జాతి మతసామరస్యం తో మెలగాలని భగత్ సింగ్ కోరుకున్నారు.కానీ ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచాన్ని చిన్నభిన్నం చేస్తున్నది. అలాగే యువత దేశం కోసం త్యాగాలు చేయాలని భగత్ సింగ్ పిలుపునిచ్చారు, కానీ ప్రభుత్వాల వైఫల్యం వలన యువత చెడమార్గం పడుతుందని లక్ష్మి అన్నారు. డ్రగ్స్ బారిన పడి యువత నిర్వీర్యం అవుతుందని, ప్రభుత్వాలు డ్రగ్స్ పూర్తిగా నివారించే చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోవిందు, భాస్కర్ రావు ,కృష్ణ, ఈశ్వరరావు, నాగరాజు, లక్ష్మి, పద్మావతి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ కు ఒక అర్జీ

ప్రజాస్వామ్యం భీమిలి జీవీఎంసి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు ఇంజనీరింగ్ విభాగానికి 01 అర్జీ వచ్చినట్లు జోనల్ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారుతదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని అన్నారు

## సేవా కార్యక్రమాలతో సిరి సహస్ర - ప్రదీప్ నాయుడు వివాహ వార్షికోత్సవం

**చిన్న శ్రీను తోనే నా రాజకీయ అడుగులు...**

**భీమిలి నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి పట్నాయక్**



తగరపువలస ప్రజాస్వామ్యం భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె సిరి సహస్ర, భోగాపురం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ద్వితీయ కుమారుడు ప్రదీప్ నాయుడు ల వివాహ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. భీమిలి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఆధ్యాత్మిక, సేవా దృక్పథంతో నిర్వహించార తగరపువలస లోని స్థానిక శివాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య దంపతుల గోత్ర నామాలతో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.దంపతులు ఇరువురు నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ప్రశాంతి పట్నాయక్ తెలిపారు.అనంతరం శాంతమ్మ మెమోరియల్ అనాథ ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పిల్లలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనాథ పిల్లల చిరునవ్వుల మధ్య ఈ వేడుక నిర్వహించడం సంతృప్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారఈ సందర్భంగా ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ.. 'చిన్న శ్రీను సోల్జర్స్' ఫౌండేషన్ ద్వారా సిరి సహస్ర ఎంతోమంది పేదలకు, వృద్ధులకు, వికలాంగులకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆమె రాజకీయాల్లోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తన రాజకీయ ప్రయాణం ఎప్పటికీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అడుగుజాడల్లోనే కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ సీనియర్ నాయకులు జీరు వెంకటరెడ్డి, వైసిపి పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షురాలు ముదుండి రాజేశ్వరి, విశాఖ జిల్లా వైసిపి పార్టీ అదికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి, విశాఖ జిల్లా వైసిపి పార్టీ యస్సి సెల్ ప్రధాన కార్యదర్శి భాగం స్వాతి సుధాకర్,6వ వార్డు మహిళా అద్యుక్షురాలు వరలక్ష్మి,తెడ్లాపు అప్పలరాజు,2వ వార్డు యస్సి సెల్ మహిళా నాయకురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



తగరపువలస ప్రజాస్వామ్యం భీముని పట్నం మండలం తాళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 2005బి2006 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం తాళ్లవలస పాఠశాలలో కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికి ఒకరు ఆనందంతో కేరింతలు కొట్టారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దిన నాగమణి .పైడ్రాజు. శ్రీనివాసరావు రూప. రమాదేవి. శాస్త్రి ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమతో పాటు చదువుకుని మరణించిన కూరా కుల అశోక్ కుమార్ కుటుంబానికి విద్యార్థులు అందరూ కలిపి తమ వంతు సహాయంగా 10000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు

## అక్రమంగా డొమిస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగంపై కఠిన చర్యలు

**సంయుక్త కలెక్టర్ - ఎస్. సేధు మాధవన్**

ప్రజాస్వామ్యం / విజయనగరం :

జిల్లాలో డొమిస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విజిలెన్స్ మరియు పౌర సరఫరాల శాఖల సంయుక్త బృందాలు సోమవారం జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయన్నారు. ఈ తనిఖీలలో కమర్షియల్ అవసరాల కోసం అక్రమంగా వినియోగిస్తున్న 9 డొమిస్టిక్ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని, మరో ముగ్గురు వ్యక్తులపై 6(ఎ) చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు మరియు గోదాములను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా గ్యాస్ సిలిండర్ల సరఫరాను సమర్థవంతంగా పర్యవేక్షించడం జరుగుతున్నదన్నారు.డొమిస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, అలాంటి



చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఈ విషయంపై అప్రమత్తంగా ఉండి, ఎక్కడైనా అక్రమ వినియోగం గమనించినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ కోరారు.

## నాన్న 'గుర్తింపు లేని సైనికుడు' పుస్తక పరిచయ సభ



ప్రజాస్వామ్యం, విజయనగరం :అమ్మ కనిపించే ..కని పెంచే దేవత .నడిపించే దైవం నాన్న . ప్రసాద్ రామ తోట రాసిన నాన్న 'గుర్తింపు లేని సైనికుడు' పుస్తక పరిచయ సభ విజయనగరం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పండుగ వాతావరణంలో జరిగింది .రచయితలకు కవులకు అన్ని విధాల ప్రోత్సహిస్తున్న విజయనగరం జిల్లా రచయితల సంఘం స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు .కార్యక్రమంలో ముందుగా సంఘం ప్రధాన కార్యదర్శి కేకే రఘునందన తొలి పలుకులు పలికారు .సంఘం అధ్యక్షులు జీవీ శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి నాలుగు ఎస్ ల రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ పుస్తకాన్ని నందివాడ చిన్న దేవి సమగ్రంగా సమీక్షించారు .ఈ కార్యక్రమంలో దాసరి పద్మ తదితరులు పాల్గొన్నారు

## భీమిలిలో ప్రపంచ కవితా దినోత్సవం



ప్రజాస్వామ్యం భీమునిపట్నం కళా సాహితీ ఆధ్వర్యంలో సోమవారం అవంతి సమావేశ మందిరంలో జరిగిన కవి సమ్మేళనం పలువుర్ని ఆకట్టుకుంది. ఈ సమావేశనికి సంస్థ అధ్యక్షులు పి. రాజేంద్ర ప్రసాద్ వర్మ అధ్యక్షత వహించారు సంధాన కర్త గా కవి బులుసు వెంకటేశ్వర్లు ముఖ్య అతిధి గా ప్రవచన కర్త రామకృష్ణనంద విచ్చేసారు బి. చెన్నయ్య శెట్టి. కంటుభుక్త రామా నాయుడు అతధులు గా విచ్చేసి కవులను సత్కరించారు.మూడు గంటల పాటు జరిగిన ఈ సమ్మేళనం లో ఉత్తరాంధ్ర జిల్లాలకి చెందిన 17మంది కవితా గానం చేశారు కె. ప్రేమానంద రావు. కొండా శంకర్ రావు. పెద్దాడ సత్యప్రసాద్ పి నిర్మల రాజు. వెంకటేశ్వర దాసు. మురళీ వర్మ.లంక వెంకట స్వామి. బండి సత్య నారాయణ. గౌతమేశ్వర్ రావు. మెరుగు బాబూరావ్. జీ.వి. అప్పారావు. డా. రమేష్ బాబు.ఎస్. శివ ప్రసాద్.డీ. యస్. కుమార్ ఎ నర్సింగ్ రావు. వి వెంకట రావు తదితరులు కవితలు చదివారు. వీరికి పుస్తకాలు బాహూకరించారు. ఈ కార్యక్రమానికి వై. హరి స్వాగతం పలికారు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి. మైలపల్లి లక్ష్మణ్ రావు టీ. బీమారావు. బొని సంజీవ రావు తదితరులు మాట్లాడారు అల్లిపల్లి అప్పారావు వందన సమర్పణ చేశారు

## స్వాతంత్ర్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్.

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**

భీమునిపట్నం ప్రజాస్వామ్యం భారతదేశానికి పూర్తిస్థాయి స్వాతంత్ర్యం రావడం కోసం అతి చిన్న వయస్సులోనే బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసిన మాహనీయుడు భగత్ సింగ్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆదర్స్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆదర్స్ హిందీ ప్రేమిమండలి వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు మాస్టర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిధిగా విచ్చేసారు. భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న భగత్ సింగ్ నిలువెత్తు విగ్రహానికి ఇరువురు పూలమాలలు వేసి శ్రద్ధాంజలు ఘటించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించడమే కాకుండా దేశ పౌరులను బానిసలుగా చేసి, జాతి సంపదను దోచుకుంటున్న ఆంగ్లేయులను ఈ దేశం నుండి తరిమి కొట్టాలని ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు నాడు పోరాటం చేశారని అన్నారు. వారిని స్ఫూర్తిగా చేసుకొని భగత్ సింగ్ పిన్నవయస్సులో బ్రిటిష్ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసించారని అన్నారు. కేంద్ర అసెంబ్లీలో బాంబులను చేతపట్టి విసిరి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని అన్నారు. భగత్ సింగ్ తన సహచరులైన



రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలసి దేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. చివరకు 23 సంవత్సరాల అతి చిన్న వయస్సులో బ్రిటిష్ ప్రభుత్వం ఈ ముగ్గురుని లాహోరు జైల్లో 23 మార్చి 1931 లో ఉరితీసిందని అన్నారు. భగత్ సింగ్ తన సహచరులు చేసిన త్యాగానికి నిదర్శనంగా నేడు దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. యువతకు స్ఫూర్తినిచ్చే ఈ మహనీయుడి త్యాగాన్ని విద్యార్థి దశ నుండే పిల్లలకు అలవర్చాలని గంటా నూకరాజు కోరారు

## భీమిలి నియోజకవర్గ వైసిపి మహిళ అధ్యక్షురాలు ప్రశాంతి పట్నాయక్ కు ఘన సత్కారం



తగరపువలస, ప్రజాస్వామ్యం వైసిపి పార్టీ ఆవిర్భావం నుండి అంకితభావంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ సముచిత గౌరవం ఉంటుందని మరోసారి నిరూపితమైంది. ఉన్నత విద్యావంతురాలై ఉండి కూడా కటుంబ బాధ్యతలు నెరవేరుస్తూ, మరో పక్క పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భీమిలి నియోజకవర్గం మహిళా అద్యుక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ సేవలను పార్టీ మహిళా ప్రజా ప్రతినిధులు గుర్తించి ఘనంగా సత్కరించారు. తగరపువలసలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ ప్రచార కమిటీ ఉపాధ్యక్షురాలు ముదుండి రాజేశ్వరి, రాష్ట్ర అంగన్వాడీ విభాగం ఉపాధ్యక్షురాలు పిల్లా సుజాత దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి, దైవ చిత్రపటాలను బహూకరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ.. వైసీపీ ఒక కుటుంబమని, క్రమశిక్షణతో పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఖచ్చితంగా ఉంటుందని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు నాయకత్వంలో ఆయన ఇస్తున్న భరోసాతో మరింత బాధ్యతగా పనిచేస్తానని వారు స్పష్టం చేశారు. అధిష్టానం అప్పగించిన ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు.

## గంటా రవితేజను మర్యాదపూర్వకంగా కలిసిన అశోక్ చక్రవర్తి



భీమునిపట్నం ప్రజాస్వామ్యం టీడీపీ యువ నాయకులు గంటా రవితేజ ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జివిఎంసి రెండవ వార్డ్ టీడీపీ నాయకులు చెట్టి అశోక్ చక్రవర్తి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రవితేజ మాట్లాడుతూ రెండవ వార్డ్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు అలాగే పార్టీ చేస్తున్న అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్తూ ప్రచారం చేయాలని కోరారు ఈ సందర్భంగా పార్టీ యువ నాయకులు రవితేజకు అశోక్ చక్రవర్తి శాలువా కప్పి సన్మానించారు

## 25లోగా ఎం-బుక్ రికార్డులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 23 : జిల్లాలో ఉపాధిహామీ, పంచాయతీరాజ్ శాఖల ద్వారా జరుగుతున్న డోలి రోడ్లు, అభివృద్ధి పనులకు సంబంధించి ఈ నెల 25వ తేదీ సాయంత్రం నాటికి తప్పనిసరిగా బిల్లులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఇంజనీరింగ్ అధికారులతో ఎం-బుక్ నమోదు, బిల్లుల చెల్లింపులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వాల్యుయేషన్ సర్టిఫికేట్ ఇచ్చామని బిల్లులు వస్తాయని భావించడం సరికాదని, 25వ తేదీ సాయంత్రం నాటికి ఎం-బుక్ రికార్డులు అందిన పనులకు మాత్రమే ఆన్‌లైన్‌లో బిల్లులు ఉంచుతామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు జరిగిన ప్రతి పనికీ, ప్రతి పైసాకు సంబంధించి ఎం-బుక్ రికార్డ్ చేసి, పాస్ ఆర్డర్ వేసి ఎం.సి.సికి అందజేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. మిగిలి ఉన్న పనులను ఈ నెలాఖరులోగా సమీక్షించుకుని, ఏప్రిల్ మాసంలో కూడా ప్రోగ్రామ్ కొనసాగనున్నందున, ఆ సమయాన్ని వినియోగించుకుని పనులన్నింటినీ శత శాతం బీటీ స్టేజ్‌కు తీసుకురావాలని సూచించారు. పనుల పురోగతిపై సోమ,మంగళవారాల్లో కూడా తిరిగి సమీక్షా సమావేశాలు ఉంటాయని, అధికారులు సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డ్వామా పి.డి కె.రామచంద్రరావు,వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**పీజీఆర్ఎస్ కు 70 అర్జీలు..-రెవిన్యూకి 18, ఇతర సమస్యలు 52**

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 23 : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు, నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, డీఆర్వో కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ లతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఇందులో 7 అర్జీలు అందగా, వాటిలో 18 రెవిన్యూ శాఖవి కాగా, ఇతర శాఖలకు చెందినవి 52 అందాయని అన్నారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందన్నారు. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని అన్నారు. వివిధ శాఖలో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ఆ సమస్య పునరావృతం కాకుండా అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో



నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇతర సమస్యలుపాచిపెంట మండలం దిగువ మూటకూడు నుండి ఎగువ మూటకూడు వరకు సిసి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డి.ఆనంద కుమార్, గ్రామ ప్రజలు దరఖాస్తు అందజేశారుజిల్లాలో వన్య ప్రాణుల సంరక్షణకు ఎటువంటి ఆదరణ లేకపోవడం వలన జంతువులు, అడవి పక్షులు అంతరించిపోతున్నాయని కురుపాం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన పి.లక్ష్మణరావు అర్జీ అందించారుకురుపాం మండలం మామిడి మానుగూడ గ్రామానికి సురక్షిత మంచినీరు పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని గ్రామస్తులు కె.బాలరాజు కోరారుసీతానగరం మండలం మరిపివలస గ్రామానికి చెందిన జి.చంద్రశేఖర్ 2020 సం లో సి సి రోడ్ నిర్మాణ పనులకు సంబంధించిన బకాయిలు మంజూరు చేయాలని కోరారుపాచిపెంట మండలం గరిసిగుడ్డి గ్రామ పంచాయతీ తాడివలస గ్రామానికి 3కి.మీ బి.టి రోడ్, చీమిడివలస రెండు వీధులకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎం.రామస్వామి దరఖాస్తు అందజేశారుగరుగుబిల్లి గ్రామంలో ఆశా వర్కర్ పోస్ట్ సెలక్షన్ లో జరిగిన అవినీతి, అర్హత లేని అభ్యర్థి నియామకంపై తగు విచారణ జరపాలని గరుగుబిల్లికి చెందిన వి.నారాయణరావు ఫిర్యాదు చేశారురెవిన్యూ సమస్యలతమ పూర్వీకుల నుండి సాగులో ఉన్న భూమిని (సర్వే నం. 18, వైశాల్యం 0.71 సెంట్లు) వేరొకరు ఆక్రమించుకున్నారని, ఆ భూమిని తిరిగి తమకు ఇప్పించాలని కోరుతూ కురుపాం మండలం మాడలంగి నుండి తిడ్డి కుబేరరావు దరఖాస్తు చేశారు.తమకు చెందిన పట్టా భూమిని (సర్వే నం. 33/27, 75 సెంట్లు) వేరే వ్యక్తులు ఆక్రమించి ఆన్‌లైన్‌లో వారి పేర్లు నమోదు చేసుకున్నారని, విచారణ జరిపి న్యాయం చేయాలని జియ్యమ్మవలస మండలం గవర్నపేట నుంచి మదు కిరియన్న ఫిర్యాదు చేశారు.తన భర్త (జోగయ్య) చనిపోవడంతో, ఇద్దరు పిల్లల పోషణ భారమైందని, సాగులో ఉన్న 'డి పట్టా' భూమిని (సర్వే నం. 97-2, 0.55 సెంట్లు) తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ పాచిపెంట మండలం పెనులవలస నుంచి చెల్లూరు భాగ్యవతి దరఖాస్తు చేశారుతోటపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల పరిహారం కింద గతంలో కేటాయించిన ప్లాట్ల స్థలంలో (ప్లాట్ నెం.138, 139, 124) వేరొకరు ఆక్రమణలు చేస్తున్నారని, తమకు కేటాయించిన ప్లాట్లను చూపించి స్వాధీనం చేయాలని పార్వతీపురం మండలం అడ్డాపుశీల నుంచి వెలమల సుబ్రహ్మణ్యం కోరారుఈ కార్యక్రమలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు

## జనగణన-2027: ఫీల్డ్ ట్రైనర్ల శిక్షణను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 23: వచ్చే ఏడాది దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సెన్సస్ 2027' సన్నాహకాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో ఫీల్డ్ ట్రైనర్ల కోసం ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి ఈ శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జనగణన అనేది దేశ భవిష్యత్తు ప్రణాళికలకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న ఫీల్డ్ ట్రైనర్లు, క్షేత్రస్థాయిలో ఎన్యూమరేటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎన్యూమరేషన్ సమయంలో డేటా నాణ్యతతో కూడినదై, పరిమాణాత్మకంగా మరియు ఖచ్చితమైన సమాచారంతో ఉండాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన సమయంలోగా ఎన్యూమరేటర్లు తమ విధులను పూర్తి చేసేలా ఫీల్డ్ ట్రైనర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారురాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఎన్యూమరేషన్ ప్రక్రియలో పాటించాల్సిన విధివిధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫీల్డ్ ట్రైనర్లకు సమగ్రంగా వివరించారుఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హేమలత మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో మేడి వరల్డ్ హాస్పిటల్ నూతన బ్రాంచ్ .....

**పేదలకు అత్యున్నత వైద్యసేవలు..ఎమ్మెల్యే కూన రవికుమార్**



ప్రజాస్వామ్యం/శ్రీకాకుళం/ఆముదాలవలస :-

శ్రీకాకుళం నగరం రైతు బజార్ జంక్షన్ లో మేడి వరల్డ్ హాస్పిటల్ నూతన బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమదాలవలస శాసనసభ్యులు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ హాజరై హాస్పిటల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. మేడి వరల్డ్ హాస్పిటల్ వంటి ఆధునిక సదుపాయాలతో కూడిన వైద్య సంస్థలు ప్రారంభం కావడం వల్ల జిల్లా ప్రజలకు నాణ్యమైన చికిత్స అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా, ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా ప్రభుత్వం మరియు ప్రైవేట్ సంస్థలు కలిసి పనిచేయాలని సూచించారు.ప్రతినిధులు మాట్లాడుతూ, అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, అత్యవసర సేవలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచి ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు.

## సత్య డిగ్రీ అండ్ పి జి కాలేజ్ లో డబ్లు ఎన్ ఎస్ వారిచే 80 మంది ఎంపిక

(ప్రజాస్వామ్యం)విజయనగరం:

సత్య డిగ్రీ అండ్ పి జి కాలేజ్ లో ఈరోజు డబ్లు ఎన్ ఎస్ (ఔచీూ), విశాఖపట్నం వారిచే ప్రాంగణ నియామకాలు నిర్వహించబడ్డాయి. ఇందులో విజయనగరం, విశాఖపట్నం మరియు శ్రీకాకుళం జిల్లా లో గల అన్ని డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. డబ్లు ఎన్ ఎస్ (ఔచీూ), సంస్థ వారు మెడికల్ బిల్లింగ్ కు గాను, డిగ్రీ విద్యార్థులు అందరికి ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్స్ కు గాను ఎంపిక చేసుకున్నారు. దాదాపు 200 విద్యార్థులు ఈ నియామకాలలో పాల్గొన్నారు. అందులో సుమారు 80 మంది ని ఎంపిక చేసుకున్నట్టు డబ్లు ఎన్ ఎస్ సంస్థ వారు తెలియజేసారు సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు గారు మాట్లాడుతూ డబ్లు ఎన్ ఎస్ (ఔచీూ) సంస్థ వారు విద్యార్థులకి మంచి అవకాశం కల్పించారాని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంకా మంచి అవకాశాలు అంది పుచ్చుకోవాలని విద్యార్థులకి ఆదేశించారు . డబ్లు ఎన్ ఎస్ (ఔచీూ) సంస్థ నుంచి వచ్చిన యాజమాన్యం కి ధన్యవాదములు తెలియజేసారు సత్య డిగ్రీ అండ్ పి జి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ యం.వి.సాయి దేవమణి, వైస్ ప్రిన్సిపల్ కెప్టెన్ సత్యవేణి




మాట్లాడుతూ విద్యార్థులకు డబ్లు ఎన్ ఎస్ (ఔచీూ) కంపెనీ వారు అవకాశాలు కల్పించడం పై హర్షం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ టీమ్ బి కె రావు, సునీత, శ్రీ.యం.ఉదయ్ కిరణ్ పర్యవేక్షణ లో నిర్వహించారు

## ఘనంగా సిరమ్మ ప్రదీప్ నాయుడుల వివాహ వార్షికోత్సవం



(ప్రజాస్వామ్యం) విజయనగరం:

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైస్సార్ సీపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వర్గం సమన్వయ కర్త గా!! శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)గారి అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు , కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగ చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటవాసు ఆధ్వర్యంలో సిరి సహస్ర నిలయం కార్యాలయ సిబ్బంది, వేద పండితులు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం పండితులు సిరమ్మ, ప్రదీప్ నాయుడులను ఆశీర్వదిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



## దత్తత తీసుకున్న వారిని కన్నబిడ్డలా సాకాలి

**జిల్లాలో తొలి చట్టబద్ధ దత్తత ప్రక్రియ పూర్తి**

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి**




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 23 : దత్తత తీసుకున్న పిల్లలను కన్నబిడ్డలా ప్రేమతో పెంచి, ఉజ్వల భవిష్యత్తును అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి తల్లితండ్రులను కోరారు. సోమవారం కలెక్టర్ ఛాంబరులో నిర్వహించిన జిల్లా ప్రత్యేక దత్తత విభాగం ఆధ్వర్యంలో ఒక ఆడపాపను దత్తత ఇచ్చే ప్రక్రియను ఆయన చేతుల మీదుగా అధికారికంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలో దత్తత కార్యక్రమంలో మొదటి ఘనతను సాధించారని, కొత్తగా ఏర్పడిన జిల్లాలో శిశు గృహ స్థాపించిన తర్వాత, చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం ఇదే తొలిసారి కావడం విశేషమని అన్నారు. జిల్లా శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న 6 నెలల పాప అవంతికను కలెక్టర్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్రం హన్మకొండ జిల్లాకు చెందిన నాగేంద్ర ప్రసాద్, శైలజ దంపతులకు అప్పగించారు. ఈ దంపతులు 2022లో సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (జూూూ) పోర్టల్‌లో నమోదు చేసుకోగా, నిబంధనల ప్రకారం 2026 మార్చిలో వారికి ఈ అవకాశం లభించిందని అన్నారు

## కాన్సర్ నిర్ధారణకు కాండక్ట్ పరికరం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం కాన్సర్ ఉందో లేదో తెలుసుకోవడానికి, దాని నిర్ధారణకు తాను తయారు చేసిన కాండక్ట్ అనే పరికరం ఎంతో ఉపయోగ పడుతుందని ఈ పరిశోధన చేసిన గీతం అసోసియేట్ ప్రొఫసర్ డా. పాద్రంకి శాంతి లత పేర్కొన్నారు. తన పరిశోధనకు సంబంధించిన వార్త కథనం లో ఈ పరికరం టాటా హాస్పిటల్స్‌లో క్యాన్సర్ నిర్ధారణ కోసం ఉపయోగిస్తున్నట్లు పేర్కొనబడిన విషయం వాస్తవం కాదని ఆమె తెలిపారు. అటువంటి సమాచారం తాను ఇవ్వలేదని, ప్రస్తుతం తన పరిశోధనలో అభివృద్ధి చేసిన బయోసెన్సర్ పరికరం ఇంకా పరిశోధనా దశలో ఉండి, ఏ హాస్పిటల్‌లోనూ క్లినికల్ వినియోగంలో లేదని స్పష్టం చేశారు. టాటా హాస్పిటల్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో నాకు ఉన్న వృత్తిపరమైన గౌరవం మరియు విశ్వాసాన్ని నేను ఎంతో విలువైనదిగా భావిస్తున్నానని చెప్పారు.

## మళ్లీ నిరసన తెలిపిన రైతులు.



ప్రజాస్వామ్యం హిరమండలం ఎడమ కాలువ దిగువన ఉన్న పంటలన్నీ చివరి కోత దశకు వచ్చాయని వాటికి నీరు అవసరం ఉందని వంశధార అధికారులు గొట్టా బ్యారేజ్ దిగువ బాగాన రాతి కట్టడం, ఇతర పనులు చేయాలని ఉద్దేశంతో నీటిని కిందికి విడిచిపెడుతున్నడంతో ఇటీవల రైతులు ఒక్కసారిగా రోడ్డుకి అధికారులు తీరు కు నిరసన తెలియజేశారు. ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులకు కేంద్ర మంత్రివర్యులకు సమాచారాన్ని ఇచ్చి వారి ఆదేశాల మేరకు ఈనెల 25 నుండి 31 తేదీ వరకు నీటిని ఎడమ కాలువ ద్వారా విడిచిపెడతామని రైతులకు హామీ ఇచ్చారు. అయితే సోమవారం వంశధార అధికారులు నీటిని నదినుండి గేటుల లేపి బయటకు విడిచి పెట్టే ప్రయత్నం చేశారు దీంతో రైతులంతా మరోసారి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉన్నత అధికారులు నీటిని బయటకు విడిచి పెట్టకపోతే పనులు ఎలా చేసుకుంటారు అని నీటిని విడిచి పెట్టాలంటూ స్థానిక బ్యారేజ్ అధికారులకు ఆదేశించచడంతో పోలీసుల సహకారంతో నీటిని విడిచి పెట్టే ప్రయత్నం చేశారు. నిరసన తెలిపిన పలువురు రైతులను పోలీసులు నచ్చజెప్పేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

## ఘనంగా సిరమ్మ ప్రదీప్ నాయుడుల వివాహ వార్షికోత్సవం

**పైడితల్లి అమ్మవారు ఆలయములో ప్రత్యేక పూజలు**

**డెఫ్ డంబ్ స్కూల్లో పలు సేవా కార్యక్రమాలు**

విజయనగరం: (ప్రజాస్వామ్యం)

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైస్సార్ సీపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వర్గం సమన్వయ కర్త గా!! శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)గారి అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు , కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా చిన్న శ్రీను





సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు ఆధ్వర్యంలో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, అభిమానులు, విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడి తల్లి అమ్మవారి ఆలయంలో సోమవారం సిరమ్మ, ప్రదీప్ నాయుడుల పేరున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పేదలకు అమ్మవారి ప్రసాదంను పంపిణీ చేశార తదనంతరం నగరంలోని డెఫ డ డశీబ్ స్కూల్లో పలు సేవా కార్యక్రమాలు చేశారు ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామ పరిధిలో సర్వేలు వేగవంతం చేయాలి

**డిప్యూటీ ఎంపీడీవో కృష్ణారావు**



పాతపట్నం, ప్రజాస్వామ్యం మండలంలోని చంగుడి గ్రామం , పాతపట్నం 2 , పాతపట్నం 3 స్వర్ణ గ్రామాల్లో సోమవారం డిప్యూటీ ఎంపీడీవో, మండల స్వర్ణ గ్రామం అధికారి కృష్ణారావు సందర్శించి పెండింగ్‌లో ఉన్న లను త్వరగా పూర్తి చేయవలెనని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధికారులు ఉండాలని, సమయపాలన పాటించాలని సూచించారు. పలు రికార్డులు పరిశీలించి పెండింగ్లో ఉన్న సర్వేలను పూర్తి చేయాలని, కుటుంబ సమగ్ర సర్వే, ఈకేవైసీలు, ఇంటి పన్నులు పెండింగ్ లేకుండా వేగవంతం చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల సిబ్బంది ఉన్నారు.